




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

సోమవారం 7 జూలై 2025


# మృతుల గుర్తింపు ప్రక్రియ షురూ....

## : పటాన్ చేరు ఏరియా ఆసుపత్రికి కలెక్టర్ ప్రవీణ్య




మిగతా 4లో

# ఫలంబరి దర్శనమిచ్చిన వన దుర్గ మాత



మిగతా 4లో

# భక్తజన సంద్రంగా మారిన పాండురంగ ఆశ్రమం




మిగతా 5లో

# పేదవారి సొంత ఇంటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

## : ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి




మిగతా 8లో

## స్వాతంత్ర సమరయోధుడు సంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని సందర్భంగా

### గజ్వేల్ పట్టణంలో ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు



గజ్వేల్. మేజర్ న్యూస్ : గజ్వేల్ పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా గజ్వేల్ ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ నేతలు కలిసి ఆయన విగ్రహానికి పూలమాలసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఏం సి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ మాట్లాడుతూ అణగారిన కులాల అభ్యున్నతి కోసం పోరాటం చేసి మహా వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. సామాజిక సమానత్వం కోసం దళితుల అధినేత కోసం పోరాడినవ్యక్తి, భారత్ పాకిస్తాన్ యుద్ధ పోరాటాలలో చురుకుగా పాల్గొని భారత దేశ రక్షణ శాఖ మంత్రిగా పని చేశారని దళితుల ఓటు హక్కు కోసం అమ్మ కమిషన్ ముందు తన వాదనలు వినిపించారని బ్రిటిష్ అధికారులపై అసమ్మతి చర్యలతో 1940లో అరెస్ట్ చేయాలని స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశానికి తొలి కార్మిక మంత్రిగా ఎన్నో సంస్కరణలు తెచ్చారు కమ్యూనికేషన్ రైల్వే రవాణా ఆహార వ్యవసాయం రక్షణ వంటి కీలక శాఖలను బాధ్యతలు వహించారని స్వతంత్ర భారతదేశంలో తొలి ఎన్నికలు జరిగిన 1952 నుంచి ఆయన చనిపోయే వరకు పార్లమెంట్ సభ్యుడిగా దేశానికి ఎన్నో సేవలు అందించారని ఎఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అజార్ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు రెడ్డి ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ పార్టీ సీనియర్ నాయకులు సుఖేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, వహీద్, నక్క రేగొండ, గాడిపల్లి శ్రీనివాస్, ఊడేం శ్రీనివాస్ రెడ్డి ,జంగం రమేష్ గౌడ్, అజ్గర్, గుంటుకు శ్రీనివాస్ గుండు లక్ష్మణ్ జాంగిర్ ఈదుగాని శివుడు పార్టీ నేతలు పాల్గొన్నారు.

# నూతన హైమక్స్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల పరిధిలోని గ్రామ అభివృద్ధిలో భాగంగా విధి చౌరస్తా దగ్గర ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్లను శనివారం ప్రారంభించి మరియు గ్రామంలో దర్గా దగ్గర పీర్లను దర్శించుకుని గ్రామస్తులకు పీర్ల పండగ శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ గౌడ్ మాజీ ఎంపిటిసి లు లింగారెడ్డి మన్నె కృష్ణ తాజా మాజీ సర్పంచ్ రఘుపతి రెడ్డి పిఏసిఎస్ వైస్ చైర్మన్ రవి సీనియర్ నాయకులు రాధా కిషన్ ప్రవీణ్ గౌడ్ జాల శంకర్ కిష్టన్న యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి శ్రీకాంత్ చరణ్ గ్రామ నేతలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు



# కొల్చారంలో వైభవంగా మొహరం వేడుకలు




కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం లో మొహర్రం ఇస్లామిక్ క్యాలెండర్‌లో తొలి నెల, కొత్త సంవత్సర ప్రారంభానికి సూచిక. మొహర్రం మాసం 10వ రోజున వచ్చే రోజుని అషురా అని పిలుస్తారు. ఇది విషాదానికి, సంతాపానికి చెందినది. రాచరిక వ్యవస్థ నశించి ప్రజాస్వామ్య పాలన రావాలని కోరుతూ మహమ్మద్ ప్రవక్త మనుమలైన హసన్, హుస్సేన్‌లు కర్బలా మైదానంలో యుద్ధం చేసి కుటుంబ సభ్యులు, అనుచరులతో సహా వీరమరణం పొందుతారు. వారి త్యాగనిరతిని, అమరత్వాన్ని స్మరిస్తూ ముస్లింలు మొహర్రంను జరుపుకుంటారు. ప్రత్యేక ప్రార్థనలు, ఊరేగింపులు నిర్వహిస్తారు. పేదలకు సాయం చేస్తారు. ఉపవాసం పాటిస్తారు. అధర్మం, అన్యాయాలను వ్యతిరేకించి ధర్మం కోసం ప్రతి ఒక్కరూ పాటుబడాలని,



ప్రజలంతా సుఖ సంతోషాలతో ప్రశాంతంగా జీవించాలని ప్రార్థిస్తారు. ఆదివారం కొల్చారం అంగడి బజార్ మజీద్ వద్ద నెలకొల్పిన పీరీలను కుల మత బేధం లేకుండా హిందూ ముస్లింలు దర్శించుకుంటారు. ముస్లింలు షర్బత్ పంపిణీ చేస్తారు. ఉదయం నుంచి రాత్రి పొద్దు పోయేవరకు పీరీల దర్శనం కొనసాగనుంది. ఈ మేరకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు ఈ కార్యక్రమంలో. షాప్ ఉద్దీన్ ఆరిఫ్ నజీర్ మున్ను బిజెపి మైనార్టీ మోర్చా ఖలీల్ మైనార్టీ కాంగ్రెస్ అక్రమ్ ఇసాక్ ఖదీర్ గాజుల ఖలీల్ మౌలా ఇబ్రహీం. తదితరులు ముస్లిం సోదరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పదవ తరగతి మిత్రుని కుటుంబానికి చేయూత



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని సలాకాపూర్ గ్రామానికి చెందిన ఎర్ర సునీల్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా తనతో చదువుకున్న తోటి పూర్వ విద్యార్థులు ఆదివారం తన కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు చేయూతగా నిలిచారు. ఈ సందర్భంగా తోటి స్నేహితులు మాట్లాడుతూ తనతోపాటు పదవ తరగతి వరకు చదువుకున్న తన స్నేహితుడు అకాల మరణం చెందడంతో తమ కుటుంబానికి చేయూతగా నిలుస్తూ 51, 700 రూపాయలు తన పాప పేరున ఫిక్స్ డిపాజిట్ చేయడం జరిగిందన్నారు. తమ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని కుటుంబానికి భరోసా కల్పించారు. దీనికిగాను సహకరించడం మిత్రులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడిపే మల్లేశం, వగలబోయిన బాలరాజు, గడిపే బిక్షపతి, వేల్పుల విజయ్ కుమార్, బియ్య రాజు, జంగిటి విజయలక్ష్మి, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి కలను నిజం చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం



మద్దూర్/మేజర్ న్యూస్ : పేదింటి కలను నిజం చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడి జీవన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా దూల్మిట్ట మండలంలోని దుబ్బ తండ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి పార్టీ నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఆశలతో ఏర్పడ్డ తెలంగాణలో పేదవాళ్లకు గత ప్రభుత్వాలు చేసిన మోసాలను ఎండ కట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన నిలిచిందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ మహిళలకు ఉచిత ప్రయాణం 2 యూనిట్ల కరెంటు 500 కే గ్యాస్ సిలిండర్ రైతు రుణమాఫీ రైతు భరోసా సన్న వడ్లకి 500 రూపాయల బోనస్ అందిస్తూ తదితర అభివృద్ధి పనులతో రాష్ట్రాన్ని అభివృద్ధి దశలో ముందుకు తీసుకుపోతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దూల్మిట్ట మండల అధ్యక్షుడు కోల సాయిలు, మద్దూర్ మండల అధ్యక్షుడు మేక మల్లేశం, మండల ఉపాధ్యక్షులు మంద శ్రీనివాస్, బెక్కల్ దేవస్థానం చైర్మన్ చొప్పరి మల్లేశం, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేటలో ఘనంగా మొహరం వేడుకలు



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఆదివారం మొహరం పండుగ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు... పెద్ద శంకరంపేటలో దూత్ పీర్.. లాల్ సాబ్.. చాన్ సాబ్... మౌలాలి.. పేర్లను పట్టణ పురవీధులు గుండా భాజా భజంతులతో ఊరేగించి పేటలోని పాత గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పీర్లను ఉంచారు.. అధిక సంఖ్యలో ప్రజలు ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## ఐఐటిహెచ్ డైరెక్టర్ మూర్తికి పదవీ కాలం పొడిగింపు



కంది మేజర్ న్యూస్ : కంది పరిధిలోని ఐఐటిహెచ్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి పదవీకాలాన్ని కేంద్ర విద్యా శాఖ ఐదు సంవత్సరాలు పొడిగించింది. ఈ మేరకు ఆదివారం సంబంధిత ఉత్తర్వులు జారీ అయ్యాయి. జూన్ నెలతో మూర్తి ప్రొఫెసర్‌గా తన పదవీ కాలాన్ని పూర్తిచేసినప్పటికీ, ఆయన సుదీర్ఘ సేవలను దృష్టిలో ఉంచుకుని మరో ఐదు సంవత్సరాల పాటు సేవలందించే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా స్పందించిన మూర్తి, "ఇది నాకు మరో అవకాసం. నూతన ఆవిష్కరణలపై మరింత దృష్టి సారిస్తాను. విద్యా రంగంలో ప్రగతికి కృషి చేస్తాను" అని పేర్కొన్నారు. ఆయన పదవీ కాలం పొడిగింపుపై ఐఐటిహెచ్ వర్గాలు, విద్యార్థులు, పరిశోధకులు హర్షం వ్యక్తం చేశారు.

# పరామర్శ



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఈర. శంకర్ రెడ్డి శనివారం గుండె పోటుతో మరణించిన విషయం తెలుసుకొని ఆదివారం వారి స్వగ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి బాధిత కుటుంబ సభ్యులతో మరియు గ్రామ పెద్దలతో మాట్లాడుతూ వారు కాంగ్రెస్ పార్టీ కి చేసిన సేవలు ఎప్పుడూ మర్చిపోలేమని వారి మరణం కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వారి వెంట న్యాయవాది సంగన్న మరియు శంకర్ రెడ్డి సోదరుడు సంగా రెడ్డి ఈ,రామ్ రెడ్డి సాయి రెడ్డి పట్లోల్ల.నాగిరెడ్డి, ఈ.విజయ్ రెడ్డి మోహన్ రెడ్డి అంజి రెడ్డి, గోపాల్ రెడ్డి, దత్తు రెడ్డి, శివ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# సూర్య క్రికెట్ అకాడమీ ఘన ప్రారంభం : పాల్గొన్న మాదిరి పృధ్విరాజ్

పటాన్ చేరు మేజర్ న్యూస్ : పటాన్ చెరువు పట్టణంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన,సూర్యా క్రికెట్ అకాడమీ ఘన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాధురి పృధ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు ఎంతో అవసరమని ఆయన తెలిపారు. క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో ఏర్పాటు చేసిన నూతన అకాడమీలో





విద్యార్థులు మంచి శిక్షణ పొంది ఉత్తీర్ణులుగా గుర్తింపు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చేరు సిఐ వినాయక రెడ్డి, డిపిఎస్ చైర్మన్ బీమ్ సెన్, హనుమంత్ రెడ్డి, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ లో నేచురల్ ఫుడ్స్ అంబలి పంపిణీ..

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోని ఆరోగ్యమే మహాభాగ్యం వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామస్తులంతా ఆరోగ్యవంతులుగా ఉండేందుకు ప్రతిరోజు యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.అలాగే దాతల సహకారంతో అంబలి, డ్రై ఫ్రూట్స్ అందించారు.ప్రతిరోజు యోగ వ్యాయామం చేసినట్లయితే ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. ప్రతి ఆదివారం ఓపెన్ జిమ్ ఆరోగ్యకరమైన న్యాచురల్ ఫుడ్స్ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యమే మహాభాగ్యం టీం సభ్యులు జీపీ స్వామి, చీకోటి వెంకటేశం,నాయిని వెంకటేశం, భూపతి,నగేష్, అరుణ్,వినయ్ గౌడ్, బట్ట మహేష్,తిరుపతి, శివకుమార్,తదితరులు పాల్గొన్నారు.



# అనంతసాగర్ లో ఘనంగా పీర్ల పండుగ

కొండాపూర్: మొహరం పండుగ వేడుకలు పీర్ల ఊరేగింపుతో ఘనంగా కొనసాగాయి. ఆదివారం ఇమామ్ హుస్సేన్ బలిదానం జ్ఞాపకార్థం మొహరం పండగను మండల కేంద్రమైన కొండాపూర్ తో పాటు అనంత సాగర్, మారేపల్లి, గొల్లపల్లి, తొగర్ పల్లి, సైదాపూర్, మల్లేపల్లి, హరిదాస్ పూర్, గంగారం, మా%శీ% దాపూర్, మల్కాపూర్, అలియా బాద్, గ్రామాల్లో ప్రజలు పీర్లకు దట్టి లు, పూలదండలు, వేసి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. పీర్ల మసీదుల నుండి గ్రామాల్లోని పలు కాలనీల మీదుగా ఊరేగింపుగా వృత్యాలతో పీర్ల ను గ్రామాల్లోని సెంటర్ ల వద్దకు తీసుకు వచ్చారు. అలయ్ భలయ్ ఆడుతూ తమ ఐక్యమత్యాన్ని చాటి చెప్పారు. కొంతమంది గ్రామాల్లో ప్రజలకు బెల్లం పానీయాలను దానం చేశారు.



# ఘనంగా మొహరం పండుగ వేడుకలు

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో ఆదివారం మొహరం పండుగ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పీర్లను ఊరేగించారు.భక్తులు దట్టీలు పూలుమలిజా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాదత్ అనగా 72 మంది ప్రాణాలు కోల్పోయిన రోజుగా మొహరం పండుగ కొలుస్తామని త్యాగానికి ప్రతీకగా పీర్ల పండుగ నిర్వహిస్తామని తెలిపారు. గ్రామంలో సాయంకాల సమయంలో కులాలకు అతీతంగా అలాయి బలాయి ఆడుతూ పండుగ వేడుకలు జరుపుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలోముస్లిం పెద్దలు అబ్దుల్ పాషా,షాదుల్లా,అబ్దుల్,సర్దార్, జానీమియా,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ తిరుమలనాథ స్వామి కళ్యాణ మహోత్సవం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో గల శ్రీ తిరుమలనాథ స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారి కల్యాణాన్ని ఆలయ పురహితులు వెంకట రామోహన్ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చల్మెడ గ్రామంలో స్వయంభుగా వెలిసిన తిరుమలనాథ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ప్రతి సంవత్సరం తొలి ఏకాదశి రోజున ఆలయ కమిటీ చైర్మన్ గ్రామ-స్తుల సహకారంతోఅంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు.ఆ స్వామివారి కృపతో ఈ సంవత్సరం కూడా సమృద్ధిగా వర్షాలు కురవాలని వేడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బాజా రమేష్, చాట్లపల్లి ఎల్లా గౌడ్, సంగేపు నారాయణ,మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రమేష్,గ్రామ కమిటీ అధ్యక్షుడు బొమ్మెన మల్లేశం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి ఉత్సవాలు



హుస్నాబాద్ మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం బిజెపి హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, పార్టీ నాయకులతో కలిసి డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి, వారి చిత్రానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అనంతరం పట్టణ కార్యదర్శి వడ్డెపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో నాగులమ్మ గుడి, పాఠశాల వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే భారతీయ జాతీయ కాంగ్రెసు విధానాన్ని ముఖర్జీ వ్యతిరేకించాడు. ఒక రాష్ట్రానికి ప్రత్యేక జెండా, ప్రధానమంత్రి ఉండటాన్ని తీవ్రంగా నిరసించాడు. ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానమంత్రులు, రెండు జాతీయ పతాకాలు ఉండటాన్ని సహించలేమన్నారు. తమ దేశంలో నివసించడానికి ఒక రాష్ట్రంలో అర్హత లేకపోవడానికి, గుర్తింపు చూపవలసి రావడం తదితర కారణాల వల్ల 1953లో కాశ్మీర్ వెళ్ళి నిరాహారదీక్ష చేయాలని నిర్ణయించి సరిహద్దు వద్ద మే 11 న అరెస్టు అయ్యాడన్నారు. 370 ఆర్టికల్ రద్దు చేయాలని డిమాండ్ చేశారని జీవిత కాలం జాతీయ ఐక్యతకు, హిందూ మతాన్ని దేశవ్యాప్తంగా విస్తరింపచేయడానికి అనేక కృషి చేసాడన్నారు. ఆయన ఆశయాలను నరేంద్ర మోదీ గారి ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోళ్లపెల్లి వీరాచారి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కర్ణకంటి నరేష్ ,పట్టణ ఉపాధ్యక్షులు తోట సమ్మయ్య, గాదాసు రాంప్రసాద్, సీనియర్ నాయకులు వేముల దేవేందర్ రెడ్డి, పోలోజు రవీందర్ చారీ, కార్యదర్శి వడ్డెపల్లి లక్ష్మయ్య, కోశాధికారి అకోజు అరుణ్ కుమార్, అధికార ప్రతినిధి నారోజు నరేష్, బీజేవైయం పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్ చారీ, ఉపాధ్యక్షులు కాంసాని లక్ష్మణ్, బొప్పిశెట్టి సాయికుమార్, బూత్ అధ్యక్షులు బుర్ర రాజు, బొనగిరి రాజేష్, బీజేపీ నాయకులు ఒగ్గోజు రాంనారాయణ, అబ్బిడి లింగారెడ్డి, బీసా శ్రీకాంత్, సిరికొండ రమేష్, దాసారి బాలకృష్ణ, చీకట్ల మహేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శ్యాంప్రసాద్ ముఖర్జీ సేవలు చిరస్మరణీయం

## : బిజెపి మండల అధ్యక్షుడు శ్రావణ్ కుమార్



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : దేశానికి డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలు చిరస్మరణీయమని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ అన్నారు.. సోమవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. జాతీయ ఐక్యత. దేశ ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ.. బిజేవైఎం అధ్యక్షుడు బొగుడాల కృష్ణ.. తదితరులు పాల్గొన్నారు.

# ఫలంబరి దర్శనమిచ్చిన వన దుర్గ మాత



పాపన్నపేట మేజర్ న్యూస్: ఆషాడ మాసం రెండవ ఆదివారం పురస్కరించుకొని ఏడుపాయల వన దుర్గ భవాని మాతను ఫలంబరి దేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా రకరకాల పండ్లతో అమ్మవారిని ఫలంబరి మాతగా ప్రత్యేక తరహాలో చుపర్లను ఆకర్షించే విధంగా అలంకరించారు. ఆషాడ మాసం పురస్కరించుకుని ఏడు-పాయల వనదుర్గ భవాని క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది .సుధీర ప్రాంతాలనుంచి అమ్మవారి దర్శనం కోసం భక్తులు భారీగా తరలివచ్చారు. మంజీర నదిలోని వివిధ పాయల్లో పుణ్య స్నానాలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం, కుంకుమార్చనలు, తలనీలాలు , బోనాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. వీరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, శ్యాం, బ్రహ్మచారి,, తదితరులు ఏర్పాటు చేయగా వేదపండితులు శంకర శర్మ, రాజశేఖర్ శర్మ, పార్థివ శర్మ, మురళి చారి,, రాజేశ్వర్ శర్మ నాగరాజు తదితరులు పూజలు నిర్వహించారు, ఏడుపాయలలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తమ సిబ్బందితో ప్రత్యేక బందో బస్త్ చర్యలు చేపట్టారు.

# మృతుల గుర్తింపు ప్రక్రియ షురూ...

## : పటాన్ చేరు ఏరియా ఆసుపత్రికి కలెక్టర్ ప్రవీణ్య

పటాన్ చేరు మేజర్ న్యూస్ : మానవ అవశేషాల అప్పగింత ప్రక్రియ సజావుగా సాగాలి అని జిల్లా కలెక్టర్ ప్రవీణ్య తెలిపారు. పటాన్ చేరు మండలం పాషా మైలారం పారిశ్రామిక వాడలో జరిగిన, సిగాచి పరిశ్రమలో పేలుడు దాటికి కార్మికులు మృతి, మృతి చెందిన కార్మికుల డిఎన్ఏ పరీక్షల ద్వారా మృతదేహాల అప్పగింత, పరిశ్రమలో పేలుడు దాటికి కార్మికులు మాంసపు ముద్దలు గా మారడంతో మాంసపు ముద్దలకు డిఎన్ఏ పరీక్షలు నిర్వహించి వారి కుటుంబ సభ్యులకు అప్పగింత పనులు సజావుగా జరిగేలా చూడాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్





ప్రవీణ్య మాట్లాడుతూ... బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని ఆమె తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చినారు. ఇప్పటివరకు పరిశ్రమలో మృతి చెందిన 42 మంది కార్మికులు, మృతులను సంబంధిత కుటుంబ సభ్యులకు అధికారికంగా అప్పగించడం జరిగిందని ఆమె తెలిపారు. 18 మంది కార్మికులు ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. సిగాచి పరిశ్రమలో ఇంకా కొనసాగుతున్న సహాయక చర్యలు రెవెన్యూ, పోలీస్ శాఖ ,మున్సిపల్ శాఖ,అగ్నిమాపక శాఖ, హైడ్రా సిబ్బంది ఇంకా శిథిలాల తొలగింపు ఇతర సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రవీణ్య తెలిపారు.

# ఉన్నత చదువులు చదివి పై స్థాయికి ఎదగాలి

## బాసర ఐఐటీ కీ ఎంపికైన విద్యార్థి విద్యార్థినిలకు శాలువాతో సన్మానించిన ఎమ్మెల్యే

నిజాంపేట మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మండలల పరిధిలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు బాసర ట్రిబుల్ ఐఐటీ కీ ఎంపికైన విద్యార్థులకు ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి స్వగృహంలో విద్యార్థులకు స్వీట్ తినిపించి శాలువతో సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ విద్యాభివృద్ధిలో నారాయణఖేడ్ పేరు రాష్ట్ర స్థాయిలో తీసుకు రావాలన్నారు. ఉన్నత చదువులు చదివి ఉన్నత పదవులను అలంకరించాలని తెలిపారు విద్యార్థులు తమ గురువులకు తమ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి వారిని గర్వించే విందంగా చూడాలన్నారు ఐఐటీ కీ ఎంపికకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందంకీ శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ గౌడ్ మాజీ ఎంపిటిసి లింగారెడ్డి మాజీ సర్పంచ్ రఘుపతి రెడ్డి పిఎసిఎస్ వైస్ చైర్మన్ రవి సీనియర్ నాయకులు రాధా కిషన్ జాల శంకర్ ప్రవీణ్ గౌడ్ మాజీ ఎంపిటిసి మన్నె కృష్ణ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి శ్రీకాంత్ కిష్టయ్య సంగమేశ్ గ్రామ నేతలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు











# ప్యారా నగర్ డంపింగ్ యార్డ్‌కు

## ఎన్జిటీ అధికారులు...




గుమ్మడిదల మేజర్ న్యూస్ : గుమ్మడిదల మండల కేంద్రంలోని ప్యారా నగర్ లో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా దీక్ష కొనసాగిస్తున్న గ్రామాల ప్రజలు, పచ్చని పల్లెలు, పంట పొలాలతో నమ్ముకుని ఉన్న ఆ గ్రామాల రైతులు,ఆ గ్రామాలపై డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసే ప్రయత్నంలో , గ్రామాల ప్రజలు వ్యతిరేక దీక్ష కొనసాగిస్తున్నారు. నేటికీ 152 వ రోజుకు చేరింది దీక్ష శిబిరం, మండల కేంద్రంలోని ప్రతి గ్రామంలో దీక్షలు చేపట్టారు. రాస్తారోకోలు చేపట్టారు. నేటికీ ఫలించిన వారి దీక్ష ఫలితం ఎన్జిటి అధికారులు ప్యారా నగర్ ఫారెస్ట్ డంపింగ్ యార్డ్ ను సందర్శించనున్నారు. గ్రామాల రైతులు అందరూ అధికారులతో సమావేశం, మా గ్రామాల గోడు అధికారులకు విన్నవిస్తామని జేఏసీ కమిటీ సభ్యులు తెలిపారు.

# ఘనంగా ఇబ్రహీంబాద్ లో పీర్ల పండుగ



నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్ : నర్సాపూర్ మండల పరిధిలోని ఇబ్రహీం బాదులో ఆదివారం నాడు ఘనంగా కులమతాలకు అతీతంగా పీర్ల పండుగను నిర్వహించారు అనంతరం గ్రామంలోని చిన్న పెద్దలు మొహరం పండుగను నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీంబాద్ తాజా మాజీ సర్పంచ్ యశోద సత్యనారాయణ యువ నాయకులు ఇబ్రహీం మల్లేశం సాకలి వీరయ్య రాకేష్ పోచయ్య వినయ్ గణేష్ మహేందర్ విజయ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పండుగలు కులమతాలకు అతీతంగా జరుపుకోవాలి

## : టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలారెడ్డి




సంగారెడ్డి మేజర్ న్యూస్: పండుగలు సమాజంలో ఏకతను, సోదరభావాన్ని పెంపొందించే సందర్భాలుగా ఉండాలని టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలారెడ్డి అన్నారు. మోహర్రం సందర్భంగా ఆదివారం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మజ్జిగను పంపిణీ చేస్తూ ఆమె మాట్లాడారు. "మతం, కులం అనే భేదాలు పక్కనపెట్టి, మనమంతా మానవతా దృక్పథంతో పండుగలను జరుపుకోవాలి. మొహర్రం త్యాగానికి, సహనానికి ప్రతీకగా నిలుస్తుంది," అని నిర్మలారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ రమేష్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు. మజ్జిగ పంపిణీకి పలువురు ప్రజలు హాజరై కార్యక్రమాన్ని అభినందించారు.

# ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం

✦ పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి , మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి





అమీన్ పూర్ మేజర్ న్యూస్ : అమీన్ పూర్ పట్టణ పరిధిలోని శ్రీ వాణి నగర్ కాలనీలో ఆదివారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎల్లమ్మ తల్లి వార్షికోత్సవం, సందర్భంగా కాలనీలో ఏర్పాటు చేసిన రజిత, కవచ అలంకరణ ఉత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన కాలనీవాసులకు, ఆయన అభినందనలు తెలిపారు. మున్సిపల్ మాజీ చైర్మన్ తో కలిసి ఎల్లమ్మ తల్లి వార్షికోత్సవ పూజలో ఆయన పాల్గొన్నారు. ఆ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లవేళల అందిస్తానని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వాయిస్ చైర్మన్ మందారం నరసింహా గౌడ్, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి ఉపేందర్ రెడ్డి కృష్ణ తలారి రాములు గోపాల్ ప్రమోద్ రెడ్డి రవి గౌడ్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తజన సంద్రంగా మారిన పాండురంగ ఆశ్రమం



మర్కుక్ మేజర్ న్యూస్: మండలంలోని పాండురంగ ఆశ్రమం తొలి ఏకాదశి సందర్భంగా ఆదివారం భక్తజనసంద్రంతో కికిరిసిపోయింది. ఎక్కడ చూసినా భక్తజనం పులకించి కనిపించారు. క్యూలైన్లో వేచి ఉన్న భక్తులకు గంటన్నరకు పైగా దర్శనానికి సమయం పట్టింది. ఉదయం శ్రీ గురు మదనానంద సరస్వతి పీఠాధిశ్వరులు మాధవానంద సరస్వతి స్వామి వారు వేంచేసి పాండురంగ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారు స్వయంగా భజన చెబుతూ భక్తులను ఆధ్యాత్మిక మార్గంలో ఓలలాడించారు. ఉదయమే ప్రారంభమైన ఉపహారం తేనేరు సేవలు భక్తులకు నిరంతరం అందుబాటులో ఉన్నాయి. ఉదయం మెల్లగా ప్రారంభమైన భర్త జనం సాయంత్రానికి ఇసుకేస్తే



రాలనంతగా పాండురంగ ఆశ్రమ ప్రాంగణం అంతా వేల సంఖ్యలో ప్రజలతో నిండిపోయింది. ఓవైపు ప్రధానాలయం మీద భక్తులు పులకించి భజనలు చేస్తుండగా.. సాదమంటపంపై సాంస్కృతిక కార్యక్రమాల పరంపర కొనసాగుతోంది. రాష్ట్రం నలుమూలలతో పాటు హైదరాబాదు నుంచి వచ్చిన సంగీత సాహిత్య సాంస్కృతిక కళాకారులు తమ ఆధ్యాత్మిక ప్రదర్శన ద్వారా స్వామివారికి వందనం సమర్పించుకున్నారు. పిఆర్టియు ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి, ఎఫ్ టి సి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, ఇతర ప్రముఖులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. బృందాలుగా ఆశ్రమానికి విచ్చేస్తున్న భక్తులు ఓ వైపు కోలాటాలు భజనలు మరోవైపు సాంస్కృతిక కార్యక్రమాల్లో మమేకమవుతున్నారు. రాత్రంతా జాగారం చేసి తెల్లవారుజామునే జల్లు స్నానం చేసి ఆ రంగన్ని దర్శించుకుని అన్న పూజలు తిలకించి అన్న ప్రసాదాలను స్వీకరిస్తారు.

# బాబు జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి...

పటాన్ చేరు మేజర్ న్యూస్ : డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం పటాన్చెరు పట్టణంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, తదితరులు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ,ఆయన చేసిన సేవలు షెడ్యూల్ కులాల పక్షాన ప్రజల మనసులను పొందిన బాబు జగ్జీవన్ అని ఆయన కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, నర బిక్షపతి వెంకటేష్ శంకర్ అఫ్జల్ పృథ్వీరాజ్ చంద్రశేఖర్ దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సైదాపూర్‌లో ప్రభుత్వ భూమి ఆక్రమణ?

కొండాపూర్, మేజర్ న్యూస్: కొండాపూర్ మండల పరిధిలోని సైదాపూర్ గ్రామంలో సర్వే నంబర్ 15లో ఉన్న ప్రభుత్వ భూమిని సుమారు రెండు ఎకరాల మేరకు అక్రమంగా కొంతమంది వ్యక్తులు గత కొన్ని సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ, కొంతభాగంలో నిర్మాణాలు కూడా చేపట్టారని స్థానిక గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.

గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ భూమిపై ఎలాంటి అధికారిక పత్రాలు లేకుండానే రైతులు అప్పటి నుంచి పంటలు సాగు చేస్తుండగా, ఇటీవల కొందరు నిర్మాణాలు ప్రారంభించడంతో గ్రామంలో చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో తహసీల్దార్ అశోక్ స్పందిస్తూ, “ప్రభుత్వ భూమిని ఎవరైనా అక్రమంగా ఆక్రమించినట్లు నిర్ధారణ అయితే వారికి ఏమాత్రం ఉపేక్ష లేదు. చట్టపరమైన చర్యలు తప్పవు. ఇప్పటికే సంబంధిత సర్వే నంబర్‌కు సంబంధించి మ్యాండల సర్వేయర్‌ను నియమించి భూమి స్థితిని పరిశీలించాలని ఆదేశించాం. సర్వే ముగిసిన తర్వాత పూర్తి నివేదిక ఆధారంగా విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకుంటాం,” అని తెలిపరు.

## తొలి ఏకాదశి పండుగ సందర్భంగా

### శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న భక్తులు



హుస్నాబాద్, మేజర్ న్యూస్: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం తొలి ఏకాదశి పండుగ సందర్భంగా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.తొలి ఏకాదశి సందర్భంగా ఆలయ ట్రస్ట్ కమిటీ తరపున భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. తొలి ఏకాదశి సందర్భంగా దాదాపు సుమారు 500 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ ట్రస్ట్ చైర్మన్ వరయోగుల మురళీధర్ స్వామి తెలిపారు. వీరితో ఆలయ ప్రధాన కార్యదర్శి అనంతస్వామి, కమిటీ డైరెక్టర్లు శ్రీ పెరంబుదూర్ అశోక్ కుమార్ వరయోగుల వేణుగోపాలస్వామి భక్తులు ఉన్నారు.

## ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : తొలి ఏకాదశి పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలోని రుక్మిణి ముట్టలేశ్వర స్వామి మందిరంలో ఆదివారం ఉదయం నుండే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో ఉదయం నుండి మహిళలు భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక జలాభిషేకాలు.. ప్రత్యేక పూజ కార్యక్రమాలు.. హారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు.. భక్తులందరికీ తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.. అధిక సంఖ్యలో మహిళలు భక్తులు ఆలయ కమిటీ బాధ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

**: చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన గోవర్ధన్ రెడ్డి**

గుమ్మడిదల మేజర్ న్యూస్ : గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా



ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... బాబు జగ్జీవన్ రామ్ సామాజిక సమానత్వానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత అని ఆయన కొనియాడారు. షెడ్యూల్ కులాల అణగారిన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారనీ ఆయన అన్నారు. నేటి తరం యువతరానికి ప్రజాప్రతినిధులకు జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ రెడ్డి, సత్యనారాయణ, వాసుదేవ రెడ్డి, చంద్రారెడ్డి ,సూర్యనారాయణ ,జైపాల్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, సాయి యాదవ్, మురళి యాదవ్ దోమడుగు రమేష్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు

# పీర్ల పండుగ వేడుకల్లో పాల్గొన్న జడ్పీటీసీ దంపతులు

మునిపల్లి సూర్య మేజర్ న్యూస్ : మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో నిర్వహించిన పీర్ల పండుగ వేడుకల్లో మునిపల్లి మాజీ జడ్పీటీసీ పైతర మీనాక్షి, బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్ స్థానిక బీఆర్ ఎస్ నాయకులతో కలిసి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత యాభై సంవత్సరాలు గా కులామతాలకు అంతీతంగా పండుగ జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు ఫారూక్ పటేల్, మాజీ ఉపసర్పంచ్ తుడుం దుర్గయ్య, కలాల్ యాదయ్య గౌడ్, మండల్ మైనార్టీ అధ్యక్షుడు మౌలానా, తుడుం సుభాష్. క్షేత్ర సహాయకులు తుడుం రాజేందర్, మాజీ వార్డు మెంబర్లు కలాల్ అంజయ్య గౌడ్, బుర్ర సురేష్ చీలపల్లి ఏక్బాల్, సిద్దె నర్సింలు(పత్తి), ఫైసల్ పటేల్ డీలర్, మంగలి ఆనందం, కటికె రజాక్, బేగరి నర్సింలు తుడుం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పేరుతో అక్రమ మట్టి తరలింపు





కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండల పరిధిలోని అలియాబాద్–గారకుర్తి కుంటలలో, రోడ్డు అభివృద్ధి పేరుతో భారీగా మట్టిని తవ్వుతూ నిబంధనలు అతిక్రమించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోడ్డు నిర్మాణం కోసం అనుమతులు ఉన్నా కేవలం ఐదు ఫీట్ల లోతు వరకు మాత్రమే తవ్వాలి అనే నిబంధనను ఉల్లంఘించి, సదరు కాంట్రాక్టర్ ఒకేఒక్క చోట 45 ఫీట్ల లోతు వరకు తవ్వకాలు చేశాడు.

ఈ మట్టి తవ్వకాలకు ఇరిగేషన్, రెవిన్యూ, పంచాయతీ శాఖల అధికారులు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, సదరు కాంట్రాక్టర్ వాటిని పూర్తిగా నిర్లక్ష్యం చేశాడు. వర్షాకాలంలో తవ్విన ఈ భారీ గుంతల్లో నీరు చేరి ప్రజల ప్రాణాలకు తీవ్ర ముప్పు ఏర్పడే పరిస్థితి నెలకొంది.

అలియాబాద్ నుండి నందిగం వరకు రూ.15 కోట్లతో జరుగుతున్న రోడ్డు అభివృద్ధి పనులకు సంబంధించి అధికార అనుమతులు తీసుకోకుండానే మట్టి తరలింపులు జరిగాయని సమాచారం. ఈ దందాకు అధికార పార్టీలోని



కొంతమంది నేతల మద్దతు ఉండడంతో, కాంట్రాక్టర్ తన దౌర్జన్యానికి మరింత బలమిచ్చినట్టు సమాచారం ఇలాంటి అక్రమాలపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, తక్షణమే తనిఖీలు నిర్వహించి, అక్రమ మట్టి తవ్వకాలను నిలిపివేసి ప్రభుత్వ ఆస్తిని కాపాడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల ఆరోగ్య భద్రతకు పెను ముప్పుగా మారిన ఈ చర్యలపై శక్తివంతమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# వైకుంఠాపురంలో తొలి ఏకాదశి మహోత్సవం వెంకటేశ్వర స్వామి దర్శనార్థం భక్తుల రద్దీ



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి శివారులో వెలు గొందుతున్న శ్రీ వైకుంఠాపురం దేవస్థానంలో ఆదివారం జరిగిన తొలి ఏకాదశి ఉత్సవం భక్తుల సందడి మధ్య అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. దేవాలయ అర్చకులు శ్రీ వరదాచార్యుల ఆధ్వర్యంలో ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, అలంకార సేవలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయం చుట్టూ పండుగ వాతావరణం నెలకొంది. తెలుగువారి శ్రావణ మాసం ప్రారంభం కావడంతో పాటు ఆదివారం జరగడంతో సంగారెడ్డి పట్టణంతోపాటు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తుల ఉత్సాహం అలవరకుపోయింది %–% వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం ఒక కిలోమీటర్ పైగా పొడవైన క్యూ లైన్ లో భక్తులు శాంతంగా ఎదురుచూశారు.

సంస్థానవాద సంప్రదాయాలను పాటిస్తూ ఆలయ ప్రాంగణంలో విభిన్న రకాల పూజా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి. దేవాలయం సమీపంలో భక్తుల సౌకర్యార్థం తాత్కాలికంగా నీటి కుళాయిలు, ఆరోగ్య సేవలు, శాంతిభద్రతల కోసం పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



వైకుంఠపురం ఆలయం నిర్మాణానంతరం జరుగుతున్న తొలి ఏకాదశి కావడంతో ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భవిష్యత్తులో ప్రతి ఏటా ఈ ఉత్సవాన్ని మరింత వైభవంగా నిర్వహించేందుకు దేవస్థానం కమిటీ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

# జై గురుదత్త విద్యాపీఠానికి చేరుకున్న తీర్థయాత్ర సేవక బృందం

**– 12 రోజుల్లో 5,514 కిలోమీటర్లు 151 పవిత్ర తీర్థాల సేకరణ**



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణంలోని జై గురుదత్త విద్యాపీఠంలో ఆదివారం ఒక విశేషమైన సన్నివేశం చోటుచేసుకుంది. విద్యాపీఠానికి చెందిన ఐదుగురు సేవకులు తీర్థయాత్ర పూర్తిచేసి ఆశ్రమానికి తిరిగి చేరుకున్నారు. పవిత్ర నదుల తీరాలకు వెళ్లి సేకరించిన తీర్థజలాలను ఆశ్రమానికి అందించారు. ఈ సేవక బృందం జూన్ 25న సంగారెడ్డిలోని ఆశ్రమం నుంచి బయలుదేరి, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, హరియాణా, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, జమ్మూ కశ్మీర్ రాష్ట్రాల్లోని ప్రముఖ నదీ తీర్థాలను సందర్శించింది. మొత్తం 5,514 కిలోమీటర్ల దూరం ప్రయాణించి, 12 రోజుల్లో 151 పవిత్ర తీర్థాలను సేకరించినట్లు నిర్వాహకులు శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి తెలిపారు.

ఈ సేవక బృందం క్రమశిక్షణతో, భక్తిశ్రద్ధలతో తీర్థసేకరణను పూర్తి చేసి తిరిగి విద్యాపీఠానికి చేరుకోవడం ఆశ్రమంలో ఆనంద వాతావరణాన్ని నెలకొల్పింది. ఈ సందర్భంగా ఆశ్రమ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, తీర్థ స్వాగత కార్యక్రమం నిర్వహించబడింది. భవిష్యత్తులో ఈ తీర్థజలాలను విద్యాపీఠంలోని వైదిక కార్యాచరణలలో వినియోగించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ సాహసోపేతమైన తీర్థయాత్ర భక్తులకు ప్రేరణగా నిలుస్తోంది. దీని ద్వారా భారతదేశంలో పవిత్ర నదుల పట్ల భక్తి భావన, వాటి ప్రాముఖ్యత మరింత ప్రచురితమవుతుందని విశ్వసిస్తున్నారు.

# సంగారెడ్డికి నాలుగు కొత్త పాఠశాలలు మంజూరు

**– హనుమాన్ నగర్, గీతానగర్, ఓడీఎఫ్ కాలనీ, ప్రగతి నగర్ లో విద్యా వెలుగు**



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణంలో విద్యా రంగానికి బలపడే మరో కీలక అడుగు పడింది. పట్టణానికి నాలుగు కొత్త ప్రాథమిక పాఠశాలలు మంజూరైనట్లు మండల విద్యాధికారి (ఎంఈఓ) శ్రీ విద్యాసాగర్ ఆదివారం అధికారికంగా ప్రకటిం చారు. విద్యా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఈ మేరకు హనుమాన్ నగర్ బృందావన్ కాలనీ, గీతానగర్, ఓడీఎఫ్ కాలనీ, ప్రగతి నగర్ వంటి అభివృద్ధి చెందుతున్న కాలనీల్లో కొత్తగా ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేయనున్నారు. "ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించే లక్ష్యంతో ఈ పాఠశాలలను తక్షణమే ప్రారంభించేలా చర్యలు చేపడుతున్నాం," అని ఎంఈఓ విద్యాసాగర్ వివరించారు. ఇకపై ఈ ప్రాంతాల్లో పిల్లలకు దగ్గరలోనే ప్రభుత్వ విద్య అందుబాటులోకి రానుండటం వల్ల, వారి తల్లిదండ్రులకు ఊరట లభించనుంది. పాఠశాలల ఏర్పాటుతో పాటు తగిన బోధన సిబ్బందిని నియమించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని సమాచారం. ఈ చర్యలు సంగారెడ్డి పట్టణంలో విద్యా విస్తరణకు పునాదిగా నిలవనున్నాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. విద్యారంగ అభివృద్ధికి ఈ తరహా అభివృద్ధి చర్యలు మరింత వేగవంతం కావాలని వారు ఆకాంక్షిస్తున్నారు.

## సంగారెడ్డి మహిళా డిగ్రీ కళాశాలకు రూ.5 కోట్ల నిధులు మంజూరు.

**– పీఎం ఉషా పథకం కింద మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్రాన్నుంచి భారీ మద్దతు**

సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం భారీ నిధులను విడుదల చేసింది. ఈ కళాశాలకి రూ.5 కోట్లు మంజూరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి అరుణ బాయి ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ నిధులు ప్రధాని ఉచిత విద్యా హక్కు అభియాన్ (పీఎం ఉషా) పథకం కింద మంజూరయ్యాయి. ఈ మేరకు కళాశాలలో అదనపు తరగతి గదులు, ఆధునిక ల్యాబ్‌లు, కంప్యూటర్ కేంద్రం, గ్రంథాలయం, శానిటేషన్, తాగునీటి సదుపాయాలు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి వినియోగించనున్నారు. "విద్యార్థులకు నాణ్యమైన విద్యా వాతావరణం కల్పించడమే మా లక్ష్యం. ఈ నిధుల ద్వారా కళాశాల శౌర్యాన్ని పెంచుతూ, బాలికలకు ఉత్తమ బోధనానుభవాన్ని అందించేందుకు కృషి చేస్తాం," అని ప్రిన్సిపల్ అరుణ బాయి స్పష్టం చేశారు. ప్రస్తుతం కళాశాలలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, వసతుల విస్తరణ అత్యవసరమైంది. ఈ నిధులు వస్తుండటంతో తల్లిదండ్రులు, విద్యార్థుల్లో ఆనందోత్సాహం నెలకొంది. స్థానిక విద్యా కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ఈ కళాశాల మరింత ప్రగతిచేకూరాలని ఆకాంక్షిస్తున్నారు.

# ఖేడ్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా ఎమ్మెల్యే

## లింక్ రోడ్డు ను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండల్ జగన్నాథ్ పూర్ నుండి పంచాగామ గ్రామం మధ్య లింక్ రోడ్డును ఆదివారం ప్రారంభించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి గ్రామల మధ్య అనుసంధానం చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి కి సన్మానం చేసి ధన్యవాదములు తెలిపిన గ్రామస్తులు ఈ కార్యక్రమంలో వారి వెంట మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు









మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి శంకరయ్య స్వామి .మైనొద్దీన్ నరేష్ యాదవ్ విజయ్ రాములు విర్ శెట్టి విఠల్ యాదవ్ సుకుమార్ పండరి శంకర్ అవప్ప గౌడ్ గ్రామ నేతలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహంకాళి అమ్మవారికి బోనాల

**: మహోత్సవంలో పాల్గొన్న తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి**



గజ్వేల్ మేజర్ న్యూస్ : అమ్మదయ ఉంటే అంతా మంచి జరుగుతుంది ౧ ఎన్ సీ రాజమౌళి అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు ఆదివారం గజ్వేల్ లోని శ్రీ మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆషాఢ మాసం బోనాల మహోత్సవంలో పాల్గొన్న తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బొగ్గుల సురేష్, ఆలయ కమిటీ చైర్మన్ కాల్వ శ్రీధర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ లోని మహంకాళి అమ్మవారి ఆలయం భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతుందని ప్రతి సంవత్సరం నిర్వహించే ఆషాడ మాసం బోనాలు ఈ సంవత్సరం అత్యంత వైభవంగా భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించుకుంటున్నారని, హైదరాబాదులో మహంకాళి అమ్మవారికి ఎలా అయితే బోనాలు సమర్పిస్తారో అదే విధంగా గజ్వేల్ మహంకాళి అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్నారని, అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని, ఆషాడ మాసం బోనాల మహోత్సవానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి అమ్మ అనుగ్రహం ఉంటుందని అన్నారు, ఈ కార్యక్రమంలో పురోహితులు నంద బాలశర్మ, బిజెపి సీనియర్ నాయకుడు జస్వంత్ రెడ్డి, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు రాజారాం, తాజా మాజీ కౌన్సిలర్ బాలేష్, నాయకులు కొమరవెల్లి శంకరయ్య,జంగం రమేష్, ఐల మహేందర్, సిద్ది నవీన్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఉత్తమ డాక్టర్ అవార్డు డా. శ్రీనివాస్




సంగారెడ్డి:మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ శ్రీనివాస్ కు రాష్ట్రస్థాయి ఉత్తమ డాక్టర్ అవార్డు లభించింది. ఈ పురస్కారాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా అందుకున్నారు. సామాజిక ఆరోగ్య సేవలతో పాటు వైద్య రంగంలో చేసిన విశేష సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు వరించిందని నిర్వాహకులు తెలిపారు. డాక్టర్ శ్రీనివాస్ ను ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సహచర వైద్యులు ప్రత్యేకంగా అభినందించారు.

ఈ గౌరవం తనపై మరింత బాధ్యతను కల్పిస్తుందన్న డాక్టర్ శ్రీనివాస్, ప్రజాస్వాస్థ్యాన్ని మెరుగుపరిచే దిశగా నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# పేదవారి సొంత ఇంటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

## : ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ మండల్ బోరంచ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ఆదివారం భూమి పూజ చేసి ప్రొసీడింగ్ సర్టిఫికెట్లును లబ్ధిదారులకు అందజేసి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి వారికి శాలువాతో సన్మానించానీ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రజలు అలాగే బోరంచ గ్రామంలో అంగన్వాడీ స్కూల్ నూతన భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే గ్రామంలో బాబా హుస్సేన్ పీర్లను



దర్శించుకుని పీర్ల పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి వారికి శాలువా కప్పిన సన్మానించిన మైనార్టీ సోదరులు ఈ కార్యక్రమంలో వారి వెంట మండల కాంగ్రెస్ నాయకులు గ్రామం పెద్దలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజ రెడ్డి మాజీ సర్పంచ్ దిగంబర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు పట్లోల లోకేష్ రెడ్డి దీపక్ రెడ్డి డోవుర్ సంగన్న దిలీప్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు సిద్ధారెడ్డినల్ల పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్



మల్లన్న అఖిలేష్ రెడ్డి మతిన్ నర్సింలు శ్యామయ్య వెంకన్న వెంకట్ రెడ్డి శేఖర్ రెడ్డి నర్సింహా రెడ్డి ఆనంద్ శ్రీనివాస్ గౌడ్ విష్ణువర్ధన్ రెడ్డి దత్తు రెడ్డి నర్సిములు గ్రామ నేతలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గొల్లపల్లికి రిజర్వేషన్ రాలేదేంటి?

**– రాజ్యాంగాన్ని విస్మరించిన రాజకీయం!**

**- కొండాపూర్ మండలంలో 20 ఏళ్లుగా ఎస్సీలకు**

**- న్యాయం జరగలేదన్న మండల ప్రజల ఆవేదన**

కొండాపూర్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం దేశానికి స్వాతంత్రం వచ్చిన 75 ఏళ్లకు పైగా అవుతోంది. కానీ, కొండాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి వంటి గ్రామాలు ఇప్పటికీ రిజర్వేషన్ల పక్షపాతం బలైపోతున్నాయని స్థానికులు గళమెత్తుతున్నారు. గడిచిన 20 సంవత్సరాలుగా మల్కాపూర్ మేజర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవికి ఎస్సీ రిజర్వేషన్ రాకపోవడమే కాక, జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లోనూ ఇదే పరిస్థితి కొనసాగుతుండటంపై తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది.

**రాజకీయ అస్త్రంగా మారిన రిజర్వేషన్లు**

ప్రజాప్రతినిధులుగా వేరే వర్గాలకు అవకాశం లేకుండా రాజకీయంగా బలమైన కుటుంబాలు, ఆర్థిక బలస్థులు రిజర్వేషన్ల పైనే తమ పాలకత్వాన్ని కూర్చుకున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన సమతా సూత్రాలు కేవలం పుస్తకాలకే పరిమితమవుతున్నాయా? అన్న ప్రశ్న ప్రజల్లో కలుగుతోంది.

**రాజ్యాంగం లేకపోతే – అధికారం గలవారిదే పైచేయి?**

రిజర్వేషన్‌లు అనేవి అధికారం గలవారే అనుకూలంగా మలుచుకుంటున్నారని మండలంలోని పలు గ్రామాల ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

వారికోసం వచ్చిన రిజర్వేషన్లు కూడా డబ్బుతో, అధికారంతో మార్చేసుకుంటున్న వాస్తవాలు ప్రస్తుతం ప్రచారంలో ఉన్నాయన్నది ఉహలు కాదు %–% ఒక గాఢమైన నిజం అని అంటున్నారు.

**ఇప్పటికీ కొనసాగుతోన్న దుష్ప్రభావం**

ప్రస్తుతం గ్రామాల్లోనే కాక మండలాల్లో కూడా – “ఈసారి మా పార్టీకి, మా కుటుంబానికి రిజర్వేషన్ వచ్చింది” అని కొంతమంది ముందుగానే ప్రచారం చేసుకుంటున్నారు. ఇది రిజర్వేషన్ ప్రక్రియలో ఒక పెద్ద లూప్‌హోల్ అన్న ఆరోపణలకు బలమిస్తోంది.

**ఇప్పుడు అయినా అధికారుల జోక్యం అవసరం**

ప్రజల గళాన్ని బలంగా వినాల్సిన సమయం ఇది. రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల శాఖలు ఈ రిజర్వేషన్ ప్రక్రియను రాజకీయాల నుండి బయటపెట్టి న్యాయంగా అమలుపరచాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.రాజ్యాంగం ఒకరిద్దరికి కాదు – అందరికీ సమానంగా ఉండాలని కోరుతూ, రాజ్యాంగ విలువల్ని కాపాడే ప్రయత్నాలు ప్రారంభించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.